# పందెం

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

గుంటూరునించి సికింద్రాబాద్ వెళ్ళే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రోజులాగానే గంటం పావు ఆలస్యంగా వచ్చి, వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆగింది.

మూడో నంబర్ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కాడు సందీప్. ఖాళీగావున్న ఓ సీటులో కూర్చుని, వెంటనే ఎదురుగా కూర్చుని వున్న ప్రయాణీకులతో మాటలు కలిపాడు.

"ఆలస్యంగా వచ్చింది కదండీ?"

అతని ఎదురు సీట్లలలో కూర్చుని వున్న అరడజను మంది అమ్మాయిలు సందీప్ వంక మౌనంగా చూసారు.

"మీరు కాలేజీ స్టూడెంట్స్‌లా కనబడుతున్నారు?" ప్రశ్నించాడు.

"అవును"

"గుడ్ నేనూ స్టూడెంట్ నే, ఇక్కడే ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్నాను" ఇంగ్లీషులో చెప్పాడు.

జేబులోంచి ఎక్స్‌లెయిర్ చాక్‌లెట్స్ తీసి ఓ అమ్మాయి అందించి చెప్పాడు..

"తీసుకోండి"

తనొకటి నోట్లో వేసుకున్నాడు..

"కొత్తవాళ్ళ దగ్గర తీసుకోం" చెప్పింది ఆ ఆరుగుర్లో ఓ అమ్మాయి

"ఆల్‌రైట్ చిన్నపందెం కడదామా పోనీ" అడిగాడు నవ్వుతూ.

పందెం అనగానే ఆరుగురి మొహాల్లో వుత్సాహం తొంగిచూపింది...

"ఏం పందెం?" అడిగిందో అమ్మాయి.

కృష్ణా ఎక్స్‌ప్రెస్ కదిలింది..

సందీప్ ఓ సారి రెండువేపులా చూసి చెప్పాడు.

"నేను చైన్ లాగుతాను"

"ఎందుకు?" అడిగింది చేతితో ఎక్స్‌లెయిర్స్ చాక్లెట్స్ పట్టుకున్న అమ్మాయి..

"పందేనికి ఏదో ఒకటి వుండాలి"

"చైన్ లాగితే ఫయిన్ వేస్తారు"



చెప్పింది అంతదాకా అసలు మాట్లాడని ఓ అమ్మాయి ఒద్దిగా భయంగా.

"కబుర్లే ఏం లాగలేదు" ఉడికించింది మరో అమ్మాయి.

సందీప్ ఆ అమ్మాయి వంక సీరియస్‌గా చూశాడు...

"పందెం" దృఢంగా చెప్పాడు

"చెయిన్ లాగుతారా?" అడిగింది ఓ అమ్మాయి.

"షూర్ నా పందెం వంద" జేబులోంచి వందరూపాయల నోటు తీసి చూపించాడు.

ఓ అమ్మాయి తక్కున వంద కాగితం లాక్కుంది.

"నా పందెం పది రూపాయలు" చెప్పింది.

"నాదీ పది" ఇంకో అమ్మాయి చెప్పింది

"అందరూ తలో పది రూపాయలూ పందెం కాయండి ఓ కే?" అడిగాడు సందీప్.

"ఓ కె ప్లెస్ఎక్స్‌ప్లెయిర్స్" చెప్పింది వాటిని పట్టుకున్న అమ్మాయి.

"అందరిచేతా అప్పగనిపించండి"

"ఈ పందెం ఇష్టమే అనేవారంతా చేతులెత్తండే" ఎక్స్‌ప్లెయిర్స్ అమ్మాయి చెప్పింది.

ఏడుగురు చేతులెత్తారు ...

ఏదోవ్యక్తివంక చూశారు ఆ ఆరుగురు అమ్మాయిలు, సందీప్.

తెల్లటి జుట్టు, ఖద్దరులాల్చీ, ఖద్దరు పంచె మెళ్లో కనపడే బంగారపు చెయిన్.

"నేనూ పందెం కాస్తున్నాను పది నాది" చెప్పాడు ముసలాయన నవ్వుతూ

"షూర్" చెప్పాడు సందీప్

"ఆ ఆకారం చెయిన్ లాగాలి" చెప్పాడు దానివంక చేత్తో చూపించి.

"అవును అదే మీ మెళ్లో చెయిన్ తాము" ఓ అమ్మాయి చప్పున చెప్పింది.

ఓ సారి చేతి గడియారం వంక చూసుకుని చెప్పాడు సందీప్.

"ఆ చెయినే"

"నీ పందెం ఎంత?" అడిగాడు ముసలాయన.

"మీదెంతో నాదీ అంతే"

"సరే మొత్తంనాది డెబ్బయ్ రూపాయలు" ఉత్సాహంతో చెప్పాడు ఆ ముసలాయన.

"రెడీ?" అడిగింది ఓ అమ్మాయి

"రెడీ"

లేచి నిలబడ్డాడు సందీప్.

"పందెం ఒప్పుకున్నట్లేనా?" అడిగాడు ముసలాయన అందరినీ.

తలూపారు అంతా.

"మంచిది నా సలహా ఒకటి

వింటావా బాబు" అడిగాడు ముసలాయన సందీప్‌ని.

"ఏమిటి?"

"చెయిన్ లాగపు-పందెంవోడిపో. అదే నీకు లాభం" నవ్వుతూ చెప్పాడు

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగింది సందీప్‌గాదు ఆ ఆరుగురిలో ఒకరు.

గర్వంగా నవ్వాడు.

"ఆ చెయిన్ లాగటానికి సరయిన కారణం లేకపోతే. లాగినవాళ్ళకి రెండు వందల ఏభయ్ రూపాయల జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష లేదా ఆ రెండు విధింప బడవచ్చు" రాఫీగా చెప్పాడు.

"జైలు శిక్ష" భయంగా అడిగింది ఓ అమ్మాయి.

"అవును వైద్య సహాయంకోసం, ఇంకా ఏదైనా ఎమర్జన్సీలో మాత్రమే లాగాలి అది"

అంతా సందీప్ వంక చూశారు. వందరూపాయల నోటుని తన జాకెట్లో దాచుకుంది దానిని లాక్కున్న అమ్మాయి.

"నీవు పందెం ఓడిపోతేనే లాభం. డెబ్భయ్ రూపాయలే నష్టపోతావ్. పందెం గెలవటానికి అది లాగితే రెండు వందల ఏభయ్ రూపాయలు జరిమానా చెల్లించాలి. అంటే ఈ పందెం గెలవటంవల్ల నూట ఎనభయ్ రూపాయలు అధికంగా నష్టపోతున్నా వన్నమాట" ముసలాయన గర్వంగా చెప్పాడు.

సందీప్ వంక చూశారు ఆరుగురు అమ్మాయిలే కాదు పందెం కట్టకుండా వాళ్ళ సంభాషణ వింటున్న ఇతర ప్రయాణీకులు కూడా చూశారు.

"తిక్క రోగం కుదిరింది ఊరికే కూర్చోక ఎందుకీ పందేలు?" అనుకున్నారు కొందరు మనసులో.

తాము పందెం గెల్చినట్లే అనుకుని అమ్మాయిలంతా ఎక్లెర్స్ తీసుకుని తిన సాగారు నవ్వుకుంటూ.

ఎవరూ వూహించలేదు అలా జరుగుతుందని

సందీప్ ఏమాత్రం తొట్రుపాటు పడలేదు.


చేతిని చాపి అలారం చెయిన్‌కి వున్న ఎర్రటి పిడిని, దాని హోల్డర్ లోంచి బయటికి తీసి బలంగా లాగాడు చెయిన్‌ని.

ఆ ముసలాయన నమ్మలేనట్లుగా చూసాడు సందీప్ వంక.

అమ్మాయిలు నోట్లోని చాక్లెట్లని చప్పరించడం ఆపి సందీప్ వంక విభ్రాంతిగా, భయంగా చూసారు.

చెయిన్ లాగగానే అందరూ అనుకునేట్లుగా బ్రేక్ యాంత్రికంగా పడదు- ఇంజన్‌లోని డ్రయివర్‌కి

లేడీ టైపిస్టు:




తెలుస్తుంది ఎవరో చెయిన్ లాగినట్లు. వ్యాక్యూం బ్రేక్ లోని ప్రెషర్ లో మార్పు రావడం వల్ల.

కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఇంజన్ డ్రయివరు బ్రేక్ వేసి రైలుని ఆపాడు. కాజీపేటకి కిలోమీటరున్నర దూరంలో ఆగింది కృష్ణా ఎక్స్‌ప్రెస్.

సందీప్ కూర్చుని నవ్వుతూ చూసాడు ఆ అమ్మాయిల వంక, ముసలాయనవంక.

తర్వాత మౌనంగా చేతిని చూసాడు. ముందర సందీప్ వంద అతని చేతిలో వుంచింది దాన్ని తన జాకెట్ లో దాచిన అమ్మాయి బయటికి తీసి ఆ నోటుని గట్టిగా ముద్దు పెట్టుకున్నది.

"గుడ్ మీ పదులు తీయండి" చెప్పాడు.

ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు తర్వాత ముసలాయనతో సహా ఆ ఏడుగురు తము ఓడి పోయిన పదులని సందీప్ కి అందించారు.

"నా చాక్లెట్స్?" అడిగాడు సందీప్.

"తింటున్నాం" చెప్పింది అమ్మాయి

"వాటిని కూడా పందెం కాసాంగా ఎలా తింటారు?" గద్దించాడు సందీప్.

బిత్తర పోతూ చూసారు ఆ ఆరుగురు.

"దాని ఖరీదు ఇచ్చేయండి"

తోటి ప్రయాణీకుడొకడు సలహా ఇచ్చాడు. అప్పటికే వారి చుట్టూ చాలా మంది గుమిగూడారు.

"ఒక్కదాని ఖరీదు అయిదు రూపాయలు" చెప్పాడు సందీప్.

"అన్యాయం" అరిచారు ఇద్దరమ్మాయిలు.

"రెండురూపాయలు చేసుకోండి" బేలగా చెప్పిందీ అమ్మాయి.

మరో పన్నెండు రూపాయలు సందీప్ చేతిలో పడ్డాయి.

"ఎనభై రెండు రూపాయలు లాభం" నవ్వుతూ చెప్పాడు ఆనందంగా.

గార్డ్, ఇంజన్ డ్రయివర్ వచ్చారు రైలు ఆగిన అయిదు నిమిషాల తర్వాత.

"ఎవరా చెయిన్ లాగింది?" అడిగాడు గుమిగూడిన జనాన్ని చూసి

సందీప్ లేచి నిలబడి చెప్పాడు

"నేనే-"

"ఎందుకు?"

"నా పర్సు కిటికీలోంచి పడిపోయింది అందుకని లాగాను"

కొద్దిసేపు చర్చ జరిగాక రెండు వందల ఏభై రూపాయలు ఫైన్ వేయాలనే నిర్ణయించాడు గార్డ్.

మారు మాట్లాడకుండా ఫైన్ కట్టేసాడు సందీప్. చెయిన్‌ని సవరించి బయటికి వెళ్ళారు గార్డ్, డ్రయివర్, అసిస్టెంట్ డ్రయివర్.

రైలు మళ్ళీ కదిలింది పావు గంట తర్వాత.

"మీకు ఒక్కొక్కరికి పన్నెండు రూపాయలే నష్టం. నాకు మాత్రం నూట అరవై ఎనిమిది రూపాయలు నష్టం."

వెక్కిరింపుగా చెప్పింది జాకెట్‌లో వంద దాచిన అమ్మాయి.

సందీప్ బదులుగా నవ్వి ఊరుకున్నాడు. మరో అయిదు నిమిషాల తర్వాత రైలు కాజీపేట స్టేషన్‌లో ఆగింది.

ఆగి ఆగకుండానే దాదాపు పది మంది కుర్రాళ్ళు లోపలికి పరుగెత్తుకొచ్చారు.


"కంగ్రాట్స్ యుహేవ్ డనిట్" అని అంటూ సందీప్‌ని చుట్టుముట్టారు. అందరితో కరచాలనం చేసారు.

సందీప్ గర్వంగా నవ్వి లేచి నిలబడ్డాడు.

"ఏమిటీ గొడవ?" అడిగాడు ముసలాయన వాళ్ళలో ఒకరిని.

"వరంగల్‌లో బయలుదేరిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ పావుగంటలో కాజీపేట వచ్చేస్తుంది కాని అరగంటలోగా అది ఇవాళ రాదని పందెం వేసాం మేం ఇంజనీరింగ్ కాలేజిలో మూడో సంవత్సరం చదువుతున్నాం ఫైనల్ ఇయర్ విద్యార్థులతో పందెం వేసుకున్నాం" ఆనందంగా చెప్పాడు ఓ విద్యార్థి ఆ ముసలాయనతో.

లేడీ టైపిస్టు:




"ఎంతకి పందెం?" పెగుల్చుకొని అడిగాడు ముసలాయన.

"మా అందరికీ తలో బీర్ బాటిల్ ప్లస్ ఆరు వందల వలభై అయిదు రూపాయలు"

"ఇరు పక్షాలలో వరంగల్ రైలు బయలుదేరిన టైం ఒకరు నోట్ చేసుకుంటే ఇక్కడికి వచ్చిన టైం మరొకరు నోట్ చేసుకున్నాం.

"మేమే గెలిచాం. చెయిన్ లాగి రైలు ఆపుతానని చెప్పాడు సందీప్ నిన్నంతా ఆలోచించి"

సందీప్ ఆ అమ్మాయిల పందాసయిన చూడకుండా బయటికి నడిచాడు.

ఆ ఏసభై రెండు రూపాయలు సందీప్ వ్యక్తిగతంగా గెలుచుకున్న పందెం అవి. అతను కట్టిన రెండు వందల ఏభై రూపాయల ఫైన్ వాళ్ళు గెలుచుకున్న పందెం డబ్బులోంచి తీసేసి, మిగతాది అంతా పంచుకుంటారని అప్తే ఆలోచించకుండానే పందెంలో ఓడిపోయిన ఆ ఏడుగురితో పాటు మిగతా ప్రయాణీకు అందరికీ అర్థమైపోయింది. ★